కిశోర బాలికలకు ఉపాధి కేంద్రాలు

నందికొండ, డిసెంబర్ 16 : నందికొండ మున్సిపాలిటీలో కిశోర బాలికలకు ఉపాధి కేంద్రాలను సీడీపీఓ గంధం పద్మావతి శని వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పైలాన్‌కాలనీలో టైలరింగ్, హిల్ కాలనీలో బ్యూటీషియన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా 50 మంది కిశోర బాలికలకు ఉపాధి శిక్షణను అందిస్తున్నామన్నారు. 45 రోజుల శిక్షణ అనంతరం వారికి సర్టిఫికేట్లు ఇస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపరవైజర్లు వెంకాయమ్మ, గౌసియా, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పైలాన్‌కాలనీలో టైలరింగ్ కేంద్రాన్ని ప్రారంభించిన సీడీపీఓ పద్మావతి

నిరుపేద కుటుంబానికి రేషన్ బియ్యం అందజేత

శాలిగౌరారం, డిసెంబర్ 16 : మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన నిరుపేద బొంత సురేశ్ ఇటీవల్ల అకాల మరణం చెందాడు. కాగా ఆ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు కట్టగూరి శ్రీనుగౌడ్ శనివారం బాధిత కుటుంబానికి 50 కిలోల రేషన్ బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్నారు. పలువురు శ్రీనుగౌడ్‌ను అభినందించారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి రేషన్ అందిస్తున్న శ్రీనుగౌడ్

సత్తయ్య సేవలు మరువలేనివి : సుధాకర్‌రెడ్డి

మునుగోడు, డిసెంబర్16: సత్తయ్య సేవలు మరవలేనివి అని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కోరిటికల్‌లో బోడిష సత్తయ్య స్మారక స్థూపావిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సత్తయ్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కూలి సంఘం జిల్లా నాయకులు మాల్గ యాదయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌలి, మండల కార్యదర్శులు ఏర్పుల యాదయ్య, జీఎంపీఎస్ అధ్యక్షులు సాగర్ల మల్లేష్, వెంకటేశం మండల సహాయ కార్యదర్శులు ముత్యాలు, ధనంజయ్య, నాయకులు పాండు, యాసరాణి శ్రీను, లింగయ్య, మహెందర్, బొడ్డుపల్లి యాదగిరి, వెంకన్న, నరసింహ, మల్లేష్, శివ, యాదయ్య పాల్గొన్నారు.

లక్ష్మాపురం మాజీ సర్పంచ్ బైక్ దగ్ధం

రామన్నపేట, డిసెంబర్16: మండలంలోని లక్ష్మాపురంలో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకుడు బత్తుల కృష్ణగౌడ్ బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి దగ్ధం చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణ గౌడ్ రోజు మాదిరిగానే తన బైక్‌ను ఇంటి ముందు పార్క్‌చేసి పడుకున్నాడు. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌కు నిప్పటించి పారిపోయారు. అలికిడిని గమనించి బయటికి వచ్చిన కృష్ణగౌడ్ బైక్ దగ్ధమవుతుండడం గమనించి నీళ్లుచల్లి మంటలను ఆర్పారు. బాధితుడు కృష్ణగౌడ్ ఫిర్యాదు మేరకు పోలీసులు క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్ రప్పించి ఆధారాలు సేకరించారు.

మరో 24 కొత్త పంచాయతీలు

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ పంచాయతీల్లోనూ ఎన్నికల నిర్వహణ కోసం వివరాలను సేకరిస్తున్నారు. జిల్లా పంచాయతీ అధికారులు ఈ వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందజేసినట్లు తెలిసింది. ఈ వివరాల ప్రకారం జిల్లాలో మొత్తం 24 నూతన గ్రామ పంచాయతీల్లోనూ ఎన్నికలు జరుగనున్నాయి. చందంపేట మండలంలో బండమీదితండా, నల్లచెలమొల్ల, చింతపల్లి మండలంలో అనాజీపురం, బాలాజీ తండా, దేవరకొండ మండలంలో గొల్లపల్లి, గిరిజన గర్‌తండా, డిండి మండలంలో కటికబండతండా, కొండమల్లేపల్లిలో పకీరుపురం, నేరడుగొమ్ము మండలంలో సుద్దబావితండా, జోడుబావితండా, పీఏపల్లి మండలంలో పోతిరెడ్డిపల్లి, సింగరాజుపల్లి, రంగారెడ్డిగూడెం, మాదారిగూడెం, గడ్డమీదితండా, పిల్లిగుండ్లతండా, మునుగోడు మండలంలో బీరెల్లిగూడెం, కాశవారిగూడెం, అనుముల మండలంలో కుపాస్‌పల్లి, కాశివారిగూడెం, గుర్రంపోడు మండలంలో కట్టవారిగూడెం, పెద్దవూర మండలంలో పుల్యాతండా, సంగారం, తిరుమలగిరిసాగర్ మండలంలోని చెంచువాని తండాలు నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు కానున్నాయి. రానున్న పంచాయతీ ఎన్నికల అనంతరం ఈ గ్రామాల్లో నూతన పాలక వర్గాల ఆధ్వర్యంలో పాలన వ్యవహారాలు కొనసాగనున్నాయి.

సైన్స్‌తోనే దేశాభివృద్ధి

- ఐఐసీటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

రామన్నపేట : మాట్లాడుతున్న ఐఐసీటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

రామన్నపేట, డిసెంబర్16 : సైన్స్ తోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ డైరెక్టర్ డి. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిజ్ఞాస కార్యక్రమంలో భాగంగా శనివారం వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వృథా నీటి నివారణ, పంట పురుగుల నివారణ, బ్యాటరీ పేపర్ ఫోల్డింగ్, మైక్రోస్కోప్ తదితర అంశాలపై ఇన్నోవేషన్ ప్రాజెక్టులను ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాస్త్ర వేత్తల విజయవంతమైన పరిశోధనలతోనే దేశం అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరగడానికి పరిశోధనలే కారణమన్నారు. అనంతరం తాను చదివిన పాఠశాలలో చిన్ననాటి మిత్రులతో కలిసి మొక్కలను నాటారు. తాను చదువుకున్న సమయంలో పాఠశాల నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి తన మిత్రులతో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సీనియర్ శాస్త్రవేత్తలు వత్స్యాల రాణి, రాజేందర్ రెడ్డి, వెంకట మోహన్, రాజేందర్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి ధరణికుమార్, ఎంఈఓ శ్రీధర్, హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, జ్యోతి, సైదుల్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే కిశోర్ కుమార్ జన్మదిన వేడుకలు

నల్లగొండ రూరల్, డిసెంబర్ 16 : తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని పానగల్ సమీపంలో గల చారుమతి చైల్డ్‌కేర్ అనాథ ఆశ్రమంలో శనివారం బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం చిన్నారులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు నోముల క్రాంతి, హరీశ్, కిరణ్, లింగస్వామి, శివ, ఆంజనేయులు, అరవింద్ , ఆశ్రమ నిర్వాహకురాలు బొడ్డు శ్రీలత పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రిలో అన్నదానం..

నీలగిరి,డిసెంబర్16: తుంగతుర్తి మాజీ ఎంఎల్ఎ గాదరి కిషోర్ 42వ పుట్టిన రోజు వేడుకలు జిల్లా కేంద్రంలో శనివారం ఘనంగా జరిగాయి. సందర్భంగా జిల్లా కేంద్ర ఆసుపత్రిలో బీఆర్ఎస్ నాయకులు దూదిమెట్ల మహేశ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు, రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కిషోశ్ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అమనగంటి వికాస్‌రెడ్డి, పోలోజు ఉమాశంకర్, బోయ సైదులు, అలెక్స్ రాజు, నరేందర్ పాల్గొన్నారు.

స్వీట్లు పంపిణీ

శాలిగౌరారం : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, ఎంపీపీ గంట లక్ష్మమ్మ, ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్ రెడ్డి, మామిడి సర్వయ్య, నూక సత్తయ్యయాదవ్, పాక రాములు పాల్గొన్నారు.

శాలిగౌరారంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్

వైభవంగా అయ్యప్ప మండల పూజ మహోత్సవం

రామగిరి, డిసెంబర్ 16 : నల్లగొండ రామగిరిలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం హోమం, పంచామృతాభిషేకాలు చేశారు. పూజల్లో అయ్యప్ప భక్తులు అలపించిన గీతాలతో ఆ ప్రాంతం మార్మోమోగింది. అలాగే రాత్రి నిర్వహించిన అయ్యప్ప రథోత్సవం నయనందనకరంగా సాగింది. వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ అయ్యప్ప గురుస్వామి కొలనుపాక రవికుమార్, గురుస్వాములు కలిశన్ అశోక్ , ఆలయ ప్రధానార్చకుడు బి.మహేశ్(శివ), మాల ధారులు పాల్గొన్నారు.

అయ్యప్ప పూజలో పాల్గొన్న మహిళా భక్తులు, అయ్యప్ప మాలధారులు,

సమస్యల పరిష్కారం కోసమే గ్రీవెన్స్‌డే

- సీజీఆర్ఎఫ్ చైర్మన్ నాగేశ్వర్

రామన్నపేట, డిసెంబర్ 16: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే వినియోగదారుల గ్రీవెన్స్‌ను నిర్వహిస్తున్నట్లు సీజీఆర్ఎఫ్ చైర్మన్ నాగేశ్వర్ తెలిపారు. మండలకేంద్రంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో శనివారం కన్జూమర్ గ్రీవెన్స్ రెడ్రెసాల్ ఫోరం (సీజీఆర్ఎఫ్) హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యుత్ వినియోగదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... డిపార్ట్‌మెంట్ నియమ నిబంధనలప్రకారం పరిశీలించి పరిష్కారిస్తామన్నారు. కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ ఇండిపెండెంట్ సభ్యులు కే వెంకటనరేశ్, ఆర్ రాజేశ్వరి, డీఈ బి విజయభాస్కర్ రెడ్డి, ఏడీఈ సీహెచ్ నరేశ్‌కుమార్‌రెడ్డి, ఏఈలు జే. నర్సింహ, వి. మచ్చేందర్, ఏఓ శ్రీనివాస్, సబ్ ఇంజినీర్లు సత్యపాల్‌రెడ్డి, మత్స్యగిరిగౌడ్, లైన్ ఇన్‌స్పెక్టర్ సోమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తులను స్వీకరిస్తున్న విద్యుత్ అధికారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

WANTED
★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటమని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

SCHOOL BUILDING SALE
★Running School Building for Sale in Armoor, District: Nizamabad, TS. Total Area 1600 Sq.yds., Total Slab Plinth Area 21000 Sft. Call: 7989918123.
NT-313178-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | మిర్యాలగూడ : 9182777059